# ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన
# క్లెయిం ప్రక్రియ

ఈ స్కీము ఎంపికచేయబడిన నిర్దిష్టమైన ప్రాంతాలలో ప్రాంతాన్ని చేరుకోవడం అనే సిద్ధాంతంతో సాగుతుంది, వీటిని భీమా యూనిట్ (ఐయు) అంటారు. సంబంధిత రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వం ద్వారా పంట భీమా విషయంలో స్టేట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీల ద్వారా తీసుకున్న నిర్ణయం ప్రకారం పంట మూలాలను మరియు ఆయా ప్రాంతాలను నిర్ణయించడం జరుగుతుంది. ఈ యూనిట్స్‌ని కీలకమైన పంటలకు గ్రామానికి/గ్రామ పంచాయితికి లేదా ఇతర ఏదైనా యూనిట్ వర్తించే విధంగా భీమా యూనిట్‌గా సూచీలో చేర్చడం జరుగుతుంది.

**ముఖ్యమైన క్లెయిం చెల్లింపులు, ప్రాంతానికి చేరుకునే ఆధారంగా, దిగువ అంశాలకు లోబడి ఉంటుంది:**

– సూచించిన భీమా యూనిట్ ప్రాంతం స్థాయిలో రాష్ట్రం కావలసిన సంఖ్యలో పంట కోత పరిశోధనలు (సిసిఈలు) కొనసాగించవలసి ఉంటుంది;

– సంబంధిత సూచించిన భీమా యూనిట్ ప్రాంతానికి చెల్లించే క్లెయింని లెక్కించేందుకు నిర్ధేశిత సమయ వ్యవధిలో సిసిఈ ఆధారిత దిగుబడి భోగట్టాను భీమా కంపెనీకి అందించవలసి ఉంటుంది.

**ఈ స్కీము కింద పంట నష్టానికి సంబంధించిన దిగువ పేర్కొన్న పంట రిస్కులకు కూడా భద్రత కలిగించడం జరుగుతుంది.**

ఏ. **నివారణ నాటు/మొక్కనాటు రిస్కు:** ఒకవేళ సూచీ ప్రాంతంలోని అత్యధిక భీమా చేసుకోగల పంటలు, వర్షపాతం లోపం లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితుల మూలంగా విత్తడానికి/నాటడానికి నిరాకరించబడితే, భీమా చేసుకున్న పంట అత్యధికంగా బీమా రాశి యొక్క 25% ఇండెమ్నిటి క్లెయిమ్స్‌కి అర్హత పొందుతుంది.

I. భద్రత రైతులకు వర్తిస్తుంది, ఒకవేళ సూచీ దశలో నాటిన ప్రాంతంలోని అర్హత రిస్కుల ప్రభావం మూలంగా విస్తృత సంఘటనలతో ప్రాథమిక దశలో పంటకు పూర్తిగా నష్టం జరుగుతే లేదా తక్కువ లేదా మితిమీరిన వర్షాపాతం మూలంగా రైతులకు నాటేందుకుగాని లేదా అంటుగట్టేందుకుగాని వీలులేకుంటే (లేదా) పంటను విత్తడానికి లేదా మొలకవేయడానికి వీలుకలగని పక్షంలో.

II. **అర్హత అంశం:**

నష్టానికి ముందు ప్రీమియం చెల్లించిన/వారి ఖాతా నుంచి ప్రీమియం కోసుకున్న రైతులకు మాత్రమే. 15 రోజులలోపున రాష్ట్ర ప్రభుత్వం కాలం ప్రారంభం కాకముందు సూచిత భీమా యూనిట్ మరియు పంట ప్రకారం నాటిన ప్రాంతాన్ని తెలియజేయాలి. పైన పేర్కొన్న ఉపద్రవాల మూలంగా సూచించిన పంటను నాటవలసిన ప్రాంతంలో 75% కంటే చోటులో నాటని పక్షంలో మాత్రమే నివారణ విత్తడం/నాట్లు చెల్లింపులు ఉంటాయి.

III. **నష్టం విశ్లేషణ పద్ధతి:**

– కీలకమైన పంటలకు మాత్రమే భద్రత వర్తిస్తుంది

– చెల్లింపులు బీమా రాశి యొక్క 25% ఉంటాయి, దాని తర్వాత పాలసి ముగించబడుతుంది.

**గమనిక:** స్కీము మార్గదర్శనల ప్రకారం, ప్రీమియం అందడానికి లోబడి, రాష్ట్రప్రభుత్వం ప్రకటన/ఆదేశం తర్వాత 30 రోజులలోపున భీమా కంపెనీ క్లెయిమ్స్ అందిస్తుంది.

బి. **నిలకడ పంట (విత్తడం నుంచి పంటకోత):** నివారించలేని రిస్కుల మూలంగా అంటే కరువు, ఎండిపోవడం, వరదలు, జలమయం, కీటకాలు మరియు వ్యాధులు, కొండచెరియలితెగిపడడం, సహజ మంటలు మరియు మెరుపులు, తుఫాను, వడగళ్లవాన, పెనుతుఫాను, టైఫూన్, అలజడులు, హరికెన్ మరియు సుడిగాలుల వలన నష్టం జరుగుతే విస్తృత రిస్కు భీమా అందించడం జరుగుతుంది.

I. క్లెయిం చెల్లింపుల **విషయానికొస్తే** వరదలు, సుదీర్ఘంగా ఎండిపోవడం, తీవ్రమైన కరువు మొదలగు సందర్భాలలో నిలకడ పంటకు కాలం మధ్యలో ప్రతికూల పరిస్థితుల క్లెయిమ్స్ వర్తిస్తాయి.

II. నష్టానికి ముందు ప్రీమియం చెల్లించిన **రైతుల** లేదా ఎవరి ప్రీమియం అయితే వారి ఖాతా నుంచి కోసుకోబడిందో వారి **అర్హత అంశం.**

**గమనిక:** సాధారణంగా పంట నాటే సమయానికి 15 రోజుల ముంది విపత్తు సంభవిస్తే, ఇది వర్తించదు. ప్రాక్సీ సూచికల ఆధారంగా రాష్ట్రప్రభుత్వం నష్టం ప్రకటనతో ఈ ఏర్పాటును వర్తింపకుండా చేయవచ్చు.

III. **నష్టం విశ్లేషణ పద్ధతి:**

ప్రభుత్వంతో సంయుక్తంగా నిర్వహించిన నష్టం విశ్లేషణ మరియు ఒకవేళ వర్తిస్తే చెల్లింపుల లెక్కను దిగువ సూత్రంతో లెక్కించడం జరుగుతుంది:

$$\frac{(\text{పరిమితి దిగుబడి – అంచనా దిగుబడి})}{\text{పరిమితి దిగుబడి}} \times \text{భీమా రాశి ణ } 25\%$$

**గమనిక:** గరిష్ట చెల్లింపులు సంభవిత క్లెయిమ్స్‌కి 25% ఉంటాయి, అయితే ఇది తుది క్లెయిమ్స్ సవరణకు లోబడి ఉంటుంది.

HDFC ERGO General Insurance Company Limited.CIN: U66030MH2007PLC177117. Registered & Corporate Office: 1stFloor, HDFC House, 165-166 Backbay Reclamation, H. T. Parekh Marg, Churchgate, Mumbai – 400020. Customer Service Address:D-301, 3rd Floor, Eastern Business District (Magnet Mall), LBS Marg, Bhandup (West),Mumbai - 400 078. Toll-free: 1800 2 700 700 (Accessible from India only)|Fax: +91 22 66383699 | care@hdfcergo.com | www.hdfcergo.com. IRDAI Reg. No.146.

IV. నష్టం విశ్లేషణ మరియు నమోదు నివేదిక కాల పరిమితి

నష్టం జరిగిన 7 రోజుల లోపున ప్రభుత్వం నష్టం వివరాల ఆధారంగా అర్హతను అందిస్తుంది. నష్టం జరిగిన తర్వాత 15 రోజులలోపున నష్టం విశ్లేషణ పూర్తి చేయబడుతుంది.

స్కీము మార్గదర్శనల ప్రకారం ప్రీమియం అండడానికి లోబడి, భీమా కంపెనీ ద్వారా ఖాతా చెల్లింపులు అందించడం జరుగుతుంది.

సి. **పంటకోత అనంతరం నష్టం:** తుఫాను మరియు తుఫానుతో కూడిన వర్షాలు మరియు చెడగొట్టు వర్షాలలాంటి ప్రత్యేక విపత్తులను ఎదుర్కొని, పంటకోత తర్వాత కోసేందుకు ఎండబెట్టిన మరియు పొలంలో విస్తరించిన పరిస్థితిలో ఉంచి పంటకోత చేసే పంటలకు భద్రత గరిష్టంగా రెండు వారాల వ్యవధికి మాత్రమే ఉంటుంది.

I. దేశవ్యాప్తంగా తుఫాను, తుఫాను వర్షం మరియు చెడగొట్టు వర్షాలతో, పంటకోసిన తర్వాత పొలంలో క్రోసి మరియు విస్తరించిన పంటకు పంటకోత నష్టం జరుగుతే, పంటకోత తేది నుంచి ఎండబెట్టడానికి గరిష్టంగా రెండు వారాల (14 రోజులు) వ్యవధి.

II. **అర్హత అంశం:** నష్టం జరగకముందు ప్రీమియం చెల్లించిన/వారి ఖాతా నుంచి ప్రీమియం కోసుకోబడిన రైతులకు మాత్రమే.

నిర్దేశిత విపత్తుల మూలంగా నష్టం జరుగుతే పంటకోత తర్వాత 14 రోజుల వరకు.

III. **నష్టం విశ్లేషణ పద్ధతి:**

రైతులు నష్టం జరిగిన తర్వాత 72 గంటలలోపున మాకు సమాచారం ఇవ్వవలసి ఉంటుంది. ఈ సమాచారం మా కాల్ సెంటర్ నంబర్ 1800 266 0700కి ఇవ్వాలి మరియు దానిలో సర్వే నంబర్ ప్రకారం భీమా పంట మరియు ప్రభావితమైన ఎకరాల వివరాలు తప్పకుండా ఉండాలి.

క్లెయిం చెల్లింపుల కోసం రైతుల సంబంధిత దస్తావేజులతో పాటు నింపిన క్లెయిం ఫారాన్ని అందించాలి.

నష్టాన్ని విశ్లేషించేవారిని నియమించి, నిర్దిష్ట సమయవ్యవ్యధిలో విశ్లేషణ పూర్తి చేయడం జరుగుతుంది. స్కీము మార్గదర్శనల ప్రకారం ప్రీమియం అందించడానికి లోబడి నష్టం విశ్లేషణ నివేదిక పూర్తవ్వడంతో క్లెయిం నివారణ చేయడం జరుగుతుంది.

డి. **స్థానిక విపత్తులు:** వడదెబ్బలు, కొండచరియలు మరియు జలమయం లాంటి గుర్తించబడిన స్థానిక అపాయాల మూలంగా నష్టం/హాని జరిగి సూచీ ప్రాంతంలోని వేరుచేయబడిన పొలాలను ప్రభావితం చేయడం.

I. కొండచరియలు, వడదెబ్బలు మరియు జలమయంలాంటి స్థానిక అలజడులు/విపత్తుల మూలంగా పంట నష్టం జరిగి, రైతు సూచి యూనిట్ లేదా ప్లాట్ ప్రభావితం అయితే స్థానిక విపత్తు కింద క్లెయిం చేసుకునే అర్హత ఉంటుంది.

II. **అర్హత అంశం:** నష్టం జరగకముందు ప్రీమియం చెల్లించిన/వారి ఖాతా నుంచి ప్రీమియం కోసుకోబడిన రైతులకు మాత్రమే.

గమనిక: గరిష్ట చెల్లింపులు భీమా తీసుకున్న విపత్తుకు వెచ్చించిన ఖర్చు నిష్పత్తులో ఉంటుంది. అయితే భీమా రాశికి లోబడి ఉంటుంది.

ప్రాంతాన్ని చేరుకోవడం (సిసిఈల భోగట్టా ఆధారంగా) కింద చెల్లింపులు స్థానిక నష్టానికంటే ఎక్కువ ఉంటే, భీమా తీసుకున్న రైతుకు రెండింటిలో అధిక క్లెయిం చెల్లించబడుతుంది. అయితే ఇది స్కీము మార్గదర్శనల ప్రకారం, ప్రీమియం అందడానికి లోబడి ఉంటుంది.

III. **నష్టం విశ్లేషణ పద్ధతి:**

రైతులు నష్టం జరిగిన తర్వాత 72 గంటలలోపున మాకు సమాచారం ఇవ్వవలసి ఉంటుంది. ఈ సమాచారం మా కాల్ సెంటర్ నంబర్ 1800 266 0700కి ఇవ్వాలి మరియు దానిలో సర్వే నంబర్ ప్రకారం భీమా పంట మరియు ప్రభావితమైన ఎకరాల వివరాలు తప్పకుండా ఉండాలి.

క్లెయిం చెల్లింపుల కోసం రైతుల సంబంధిత దస్తావేజులతో పాటు నింపిన క్లెయిం ఫారాన్ని అందించాలి.

నష్టాన్ని విశ్లేషించేవారిని నియమించి, నిర్దిష్ట సమయవ్యవ్యధిలో విశ్లేషణ పూర్తి చేయడం జరుగుతుంది. స్కీము మార్గదర్శనల ప్రకారం ప్రీమియం అందించడానికి లోబడి నష్టం విశ్లేషణ నివేదిక పూర్తవ్వడంతో క్లెయిం నివారణ చేయడం జరుగుతుంది.

**గమనిక: యుద్ధం మరియు అణుఅపాయాలు, ఉద్దేశపూరిత హాని మరియు నివారించగల ఇతర అపాయాలను నిరాకరించడం జరుగుతుంది**

**క్లెయిం ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోండి – ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన**

**ముఖ్య గమనిక:**

**పైన పేర్కొన్న సంఘటనల మూలంగా ఏవైనా నష్టాలు జరుగుతే, రైతులు మా కంపెనీని సంప్రదించి మరియు సంఘటన జరిగిన 48 గంటలలోపున సమాచారం అందించాలి. సమాచారంతో పాటు సర్వే నంబర్ ప్రకారం భీమాతీసుకున్న పంట మరియు ప్రభావితమైన ఎకరాలు మరియు బ్యాంకు/మధ్యవర్తి/సిఎస్‌సి కేంద్రాలు అందించిన ప్రీమియం చెల్లింపు ధృవీకరణ వివరాలు అందించాలి. ఒకవేళ వర్తిస్తే నష్టం సంఘటన మరియు నష్టం తీవ్రతను బలపరిచే స్థానిక వార్తా పత్రికల కటింగులు మరియు ప్రాముఖ్యమైన ఆధారాలను అందించాలి.**

1. **రైతులు 18002660700కి ఫోన్ చేసి, నష్టం సంభవించగానే వెంటనే అప్‌డేట్ అందించాలి.**
2. **రైతులు జిల్లా వ్యవసాయ కార్యాలయానికి రావచ్చు. డిఏఓ ద్వారా మా ప్రతినిధికి తెలియజేయడం జరుగుతుంది.**
3. **రైతులు వారి సంబంధిత బ్యాంకులను కూడా సందర్శించవచ్చు.**